
శ్రీ పిళ్లి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 10

సంచిక : 04

నేపథ్యం:

మాయ - సద్గురు సమాశ్రయం

ఆశ్వయుజ పౌర్ణమి

Oct 26, 2026


శ్రీ పిల్లి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం

మమ మాయా దురత్యయా: ఈ సత్సంగంలో శ్రీ సార్ సద్గురు సమాశ్రయము చేసే మార్గము - అందులో వచ్చే అడ్డంకులు - సద్గురు సన్నిధి - సహాయంతో అవి అధిగమిస్తూ సద్గురువుకు శరణాగతి చేసే మార్గము వివరించారు. సద్గురువు శరణాగతి ఎలా చేయిస్తారో స్వానుభావముతో సార్ తెలుపుతున్నారు.

స పితా స చ మే మాతా స బంధుః స చ దేవతా |

సంసారమోహనాశాయ తస్మై శ్రీగురవే నమః ||

విషయ సూచిక

సంపాదకీయం	4
భక్తుల అనుభవాలు	9
శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు	13
సార్ సత్సంగం	26
మహాత్ముల వాక్యాలు	29


శ్రీ పిల్లి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సంపాదకీయం

ఓం సాయిరాం

శ్రీ జ్ఞానేశ్వరి మహారాజ్ చే విరచిత మైన భగవత్ గీత (జ్ఞానేశ్వరి నుండి) :
దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా
మా మేవ యే ప్రపద్యవే మాయామేతాం తరన్తి తే - విజ్ఞాన యోగము (7) 14

"ఓ అర్జునా, మహత్తత్వము మొదలగు నా మాయను దాటి నా మూలస్వరూపమును ఎటుల పొందనగు ననువది ఇప్పటి ప్రశ్న. **పరబ్రహ్మమనెడి పర్వతము పైన మూలసంకల్పమనెడి జలముతో పాటు మాయయనెడి నది యందు అతి చిన్నదగు మహాభూత మనెడి నీటిబుడగ (బుద్బుదము) పుట్టును.** ఆ పిమ్మట సృష్టిరచనా ప్రభావము వలనను మరియు కాలక్రమముతో పాటుగమ వృద్ధి పొందుచూ వేగముతో కర్మమార్గము మరియు మోక్షమార్గముయనెడి రెండు ఎత్తయిన తటముల (ఒడ్డు) గుండా జల ప్రవాహము తన యిష్టానుసారము యిటునటు పోవుచుండును. ఆ పైన సత్త్వ రజస్తమో గుణములనెడి త్రిగుణరూపమునగల వర్షము వలన చక్కగా నిండి తన మోహమనెడి వరద ద్వారా యమము (మనో నిగ్రహము), నియమము (ఇంద్రియ నిగ్రహము) లనెడి నగరములను ముంచివేయును. ఇందు ప్రతిచోట ద్వేషమనెడి సుడిగుండము లుండును. మత్సర మనెడి తిరుగుడు లుండును. ఉన్మాదము మొదలగు భయంకరమైన మొసళ్ళు, తిమింగలములును కనిపించుచుండును. ప్రపంచ మనెడి పెక్కు మలుపులు ఉండును.







శ్రీ పిళ్ళై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

కర్మాకర్మలనెడి అలలపైన సుఖ, దుఃఖమనెడి చెత్తయుండును. నదియందుగల విషయవిలాసము యనెడి లంక *(నదీ ద్వీపం)* ను వాసనలనెడి అలలు కొట్టుకొనుచుండును? అంతేగాక జీవుడనెడి ఫేనపుంజములు *(నురగల సమూహాలు)* వ్యాపించి యుండి కనిపించుచుండును. ఆ నదియొక్క అహంకార మనెడి ప్రవాహమున విద్యామదము, ధనమదము, బలమదములనెడి మూటి యొక్క అలలు లేచుచుండుటేగాక విషయ వాసన లనెడి అలలుకూడ వచ్చుచుండును. ఇంకను అందు ఉదయము, అస్తమయము అనెడి వరద వలన జనన మరణము అనెడి గోతులు పడుచుండును. వాటియందు పంచభూతాత్మక సృష్టియొక్క నీటి బుడగలు ఎల్లప్పుడు లేచుచుండును. **ఆ నదియందలి మోహము, భ్రమ మొదలగు మత్స్యములు ధైర్యము యొక్క మాంసమును ఒలుచుకొని తినుచుండును.** అప్పుడు వంకర టింకరగా గల అజ్ఞానమనెడి తిరుగుడులోపడి యిటునటు తిరుగుచుండును. ఆ మాయ యనెడి నదిలో భ్రమ యనెడి ముఱికి వలన నేర్పడ్డ శ్రద్ధ యనెడి ఊబియుండును; రజోగుణము యొక్క వర్ణనము స్వర్గలోకము వరకు వినిపించును. ఆ మాయారూపియగు నదిలో తమోగుణ ప్రవాహము అత్యధికముగను, అతి ప్రబలముగను నుండును. సత్వరూపమున గల గోతులను యీది దాటివచ్చుట చాల కష్టమగును. ఆ మాయానది చాల దుష్టమైనదీ, కఠినమైనదిన్నీ. ఇందు వచ్చెడి జనన మరణములనెడి వరద వలన సత్యలోకమునందలి కోటలు పడిపోవును. బ్రహ్మాండమనెడి గొప్ప గొప్ప రాతిబండలుకూడ కదలి పడిపోసాగును.







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

ఈ మాయానది యందలి జలము యొక్క ప్రచండ వేగమున యిప్పటివరకు దాని తరంగములు ఆగుట యనునదే లేదు. ఇట్టి మాయ యనెడి వరదను యీది ఏ రీతిని ఎవడు దాటి రాగలడు? ఇందు మరొక విచిత్ర విషయము కూడా గలదు. **ఈ మాయ యనెడి నదిని దాటుటకు మన మవలంబించెడి ఉపాయము వలన మరికొన్ని క్రొత్త బాధలు కూడ తటస్థించును.** ఇక యీ బాధలేవో చెప్పెదను, వినుము. కొందరు తమ స్వబుద్ధిపై విశ్వాసముంచి యీ నదిలో ప్రవేశింతురు, కాని అట్టివారు వెంటనే తమ స్మృతిని పూర్తిగా కోల్పోవుదురు. కొందరు అజ్ఞానమనెడి గోతియందలి అభిమానపు నోటియందు పడుదురు. కొందరు యీ నదిని దాటుటకుగాను తమ నడుముకు కట్టుకొనిన వేదత్రయ మనెడి సారకాయ బుర్రతోపాటు, అహంకార మనెడి ఒక పెద్దరాతిని కూడ తమ నడుముకు కట్టుకొందురు; అట్టి స్థితిలో గల వారిని ఉన్మాదమనెడి చేప పూర్తిగా కబళించివేయును. కొందరు తమ యౌవనముపై విశ్వాసము గలవారై దానిని *(నదిని)* దాట గోరెదరు. కాని వారు విషయ లంపటత్వమనెడి తిరుగుడులో పడిపోదురు. మరియు విషయము లనెడి మొసలి వారిని నమిలివేయుచుండును. ఆ పిమ్మట వారు యీ నదియొక్క వార్ధక్యరూపమున గల బుద్ధి భ్రంశమనెడి వలలో అచ్చటచ్చట చిక్కుపడిపోదురు. పిమ్మట శోక మనెడి రాతి బండకు కొట్టుకొని, రాగ మనెడి సుడిగుండములో మోసగింపబడి, తల పైకెత్తినప్పుడెల్ల ఆపద లనెడి రాబందులు వారిని అతికఠోరముగ ముద్దుపెట్టుకొని ఒలుచుకొని తినును. పిమ్మట వారు దుఃఖమనెడి మురికితో అంటుకొని పోయి, అంతమున మరణ మనెడి యిసుక దిబ్బ వద్దకు చేరి అందు చిక్కుకొని మరణింతురు.







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

ఈ రీతిని విషయ లంపటత్వమున పడియుండు వారి జీవితము సంపూర్ణముగ వ్యర్థమైనదే. కొందరు యజ్ఞ విధానమును తామీ మాయానదిని దాటుటకు పరికరముగ నేర్పరచుకొని యీ పరికరమను సారబుర్రను తమ పాట్టక్రింద కట్టుకొని స్వర్గసుఖ మనెడి గోతిలో పోయి పడెదరు. మరి కొందరు మోక్షమును సంపాదించవలెనను ఆశతో కర్మలనెడి బాహువులను తమకు ఆధారముగ చేసికొందురు; కాని వారు విధి - నిషేధములు అనగా కర్తవ్యా కర్తవ్యము లనెడి సుడిగుండమున చిక్కుకొందురు. **వైరాగ్యమనెడి నౌక ప్రవేశించుటకు కూడ వీలులేనట్టిన్ని, వివేక మనెడి దారము దూరనట్టిన్ని, యోగసాధనమున** *(భగవంతుని తో కలయిక)* **మాత్రమే ఏ కొద్దిగనో దాటుటకు వీలగునట్టిదిన్ని యగు ఆ మాయానదిని గురించి జీవుడు దానిని దాటగలడని పోల్చి చెప్పుటకు తగిన దేదియును లేదని చెప్పితీరవలెను.** పథ్యము చేయని రోగికి రోగనివారణ యగునెడల, దుర్జనుని బుద్ధిని వశపరచుకొనుటకు ఏదైన ఉపాయ ముండునెడల, లోభి తన చేతికి వచ్చిన సంపదను విడచిపెట్ట గలుగునెడల, దొంగ నిండుసభలో దూరగలుగునెడల, చేపను వేణువు ఖ్రింగివేయ గలుగునెడల, పిరికివాడు యక్షిణిని భయపెట్టి వెనుదిరుగునటుల చేయగలుగునెడల, లేడిపిల్ల వలను త్రెంచివేయ గలుగునెడల, చీమ మేరుపర్వతము పైకెక్కి దాని ఆవలి ఒడ్డునకు పోగలుగునెడల జీవుడుకూడ మాయానది ఆవలి ఒడ్డునకు చేరినటుల కనిపించగలడు.

కావుననే ఓ అర్జునా, స్త్రీనే సమస్తముగా భావించు మానవుడు స్త్రీని తన వశమునందుంచుకొనజాలని రీతిని జీవుడు కూడా మాయానదిని యీది దాటజాలడు. **ఏకనిష్టతోనూ, అనన్య భావముతోనూ కేవలము నన్నే**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

(విశ్వరూపుడైన సద్గురునే) **భజించువారు మాత్రమే యీ నదిని యీది దాటగలరు.** లేదా, వారిని గురించి యిటుల చెప్పవచ్చును. **వారు యీ నదిని యీది దాటవలసిన ఆవశ్యకతయే యుండదు. ఏలనన, వారి ముందుగల 'యీవలి ఒడ్డున నీరు వుండనే వుండదు.**

సద్గురువనెడి మంచినౌక లభించినవారు,

- *(సద్గురు ప్రసాదిత విశ్వరూప సందర్శనము అను)* **అనుభవమనెడి కౌపీనమును బిగించి కట్టుకొనినవారు,**
- **ఆత్మబోధ** *(సద్గురు ప్రేరణ)* **యనెడి తెప్ప దొరికినవారు,**
- *(నేను చేస్తేనే కదా అయ్యేది, నేను చేస్తున్నాను, నేనే చెయ్యాలి అనే)* **ఆ అహంకార మనెడి మిక్కుటమగు బరువును పారవైచి**
- *(ఇష్ట - అయిష్టములు)* **సంకల్ప - వికల్పము అనెడి అలలనుండి తప్పించుకొని,**
- **విషయాసక్తి యనెడి తీవ్రమైన వానదెబ్బనుండి కాపాడుకొని, ఏకత్వపు రేవుకుచేరి,**
- **ఆత్మబోధ** *(స్థిరమైన సద్గురు వాణి)* **యనెడి బల్లకట్టును అందుకొని,**
- **వెంటనే నిరాశ** *(ఆశ/కావలి అనే కోరిక లేకుండుట)* **యనెడి ఆవలి ఒడ్డునకు చేరినట్టివారు మాత్రమే,**
- **వెంటవెంటనే వైరాగ్యమనెడి** *(రాగము లేకుండుట)* **చేతులతో నెట్టుకొనుచూ,**
- **'అహం బ్రహ్మాస్మి'** (చేయించేది / చేసేది సర్వము సద్గురువే) **యనెడి శ్రద్ధా సామర్థ్యము వలన పైన తేలుచూ,**
- **అంతమున అనాయాసముగనే** *(ఏమి కోరనక్కరలేని స్థితి)* **నివృత్తి తటము వద్దకు పోయి చేరుదురు.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఈ మార్గమున నుండి నన్ను భజించువారు మాత్రమే నా యీ మాయానదిని యీది దాటగలరు. కాని, యిట్టి భక్తులు చాలా అరుదు.

మనకు సమర్థ సద్గురు సాయినాథుడు చెప్పినది మననము చేసి ఆచరణలోకి తెచ్చుకోవాలి.

ఎవరైతే ఎప్పుడూ నన్నేచూస్తూ, నా గురించే వింటూ, ఎప్పుడూ 'సాయి, సాయి' అని స్మరిస్తూ, నా యందే మనస్సు నిలుపుతారో, వారు నిశ్చయంగా దైవాన్ని చేరుకుంటారు. వారు యిహపరాల గురించి భయపడనక్కర లేదు.

ప్రాణులన్నిటి రూపాలలో నేనే సంచరిస్తుంటాను. ఎవరిపైపై కోపించినా, దూషించినా నాకు చాలా బాధ కలుగుతుంది.

మనకు ప్రతి క్షణమూ ఒక సువర్ణావకాశం. మనకు తారసిల్లు దృశ్యాలు, పరిస్థితులు అన్నీ కూడా అనంత కరుణామయుడు మన ముక్తి కోసం ఏర్పాటు చేసినవే. ప్రతిక్షణమూ ఆయన మననుండి ఆశించేది ఆ పరమాత్మను దర్శించాలని మాత్రమే! అంటే అన్నింటికీ ఆధారము పరమాత్మ అని, ఆయన స్మరణలో ఉండటం సకల శాస్త్రముల సారము అని గుర్తించి మన జన్మను చరితార్థము చేసుకుందుము గాక!

భక్తుల అనుభవాలు

ఓం సాయిరాం







శ్రీ పిళ్ళి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

30/6/07, గొలగమూడి

M.S.S. PhaniRam

బోధనా దక్షత :

నేను సాయిశివ గారి పక్కన కూర్చున్నాను, అప్పుడు సార్ సత్సంగం చెప్తూ ఉన్నట్టుండి వండుకుని తినడం గురించి ఎత్తుకున్నారు, నా పక్కన ఉన్న సాయిశివ గారిని తెగ పొగుడుతున్నారు వండుకుని తింటున్నందుకు. ఆయనతో సార్ అప్పుడు ఇలా చెప్పారు: "నువ్వు అలాగే వండుకుని తిను శివ, నిన్ను ఆ నియమమే ఉన్నత స్థితికి తీసుకుని వెళ్తుంది, నువ్వు foreign వెళ్ళినా వండుకునే తిను, అది చాలా మంచిది."

ఇలా వండుకోవడం గురించి ఆయనతో ఏదో ఏదో చెప్తుంటే నాకు కూడా వండుకుని తినాలనిపించింది. అప్పుడు నాకు ప్రేరణ కలిగి సార్‌ని అడిగితే, "నువ్వు వండుకుని తింటే నాకు చాలా సంతోషమని" అన్నారు. ఆ తర్వాత రెండో రోజు నుంచి మొదలెట్టా. అసలు ఆ రోజు నేను మధ్యాహ్నం (మే నెల) ఎండ కూడా లెక్క చెయ్యకుండా (స్వామికృప వలన) స్వామి సమాధికి ప్రదక్షిణలు చేస్తూ "నన్ను బాగు చెయ్యి స్వామి" అని ఏదో ఏదో వేడుకున్నాను. ఇక్కడకి వచ్చేసరికి సార్ నా చేత ఆచరిస్తాను అని చెప్పించుకున్న నియమం నాకు correct మందు, అని అర్థమైంది.

సర్వజ్ఞత్వం :

1) నాకు PG Student paper contest (Bangalore) ఇంక రెండు రోజులు అనగా దగ్గు, జలుబు, తలనొప్పి మొదలయ్యాయి. ఆహారం తీసుకోవడం కూడా తగ్గిపోయి నీరసం, జ్వరంగా ఉందన్న sensation. రేపు seminar అనగా ఈ రోజు రాత్రి 12:00 గం|| పడుకున్నప్పుడు కూడా తీవ్రంగా ఉంది. ఊపిరి కూడా పీల్చుకోలేకుండా ఉంది, ఇంకా







శ్రీ పిళ్ళి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

presentation slides కూడా prepare చేసుకోలేదు. పడుకుంటూ సార్ మీరే దిక్కని చెప్పుకుని పడుకున్నా. మర్నాడు లేచేసరికి జలుబు, తలనొప్పి పూర్తిగా తగ్గిపోయాయి. అప్పుడు slides తయారు చేసి ఎలా చెప్పాలో కూడా prepare అయ్యాను. ఆ రోజు నాకు 2nd prize (4,000/-) వచ్చాయి.

ఈ డబ్బు ఏమి చెయ్యాలని ఆలోచించుకుంటూ సార్ ఏమి చెప్తే అది చేద్దామని వెంటనే గొలగమూడి వచ్చాను. నేను సార్‌తో ఏమీ చెప్పకుండానే, సహజంగా చెప్తున్నట్టు ఆ రోజు మొత్తం "మదర్ థెరిస్సా ఆశ్రమానికి 50 పైసలు ఇచ్చినా [పుణ్యమే]" అని చెప్పారు. నేను అదే ఆచరించాను.

2) నేను ఒకసారి గొలగమూడి రావాలా వద్దా అని చీటీలు వేసి వచ్చాను, ఎందుకంటే అప్పుడు చెయ్యడానికి project work చాలా ఉంది, గొలగమూడి కూడా రావాలని ఉంది. అయితే ఇక్కడ సత్సంగం జరిగేటప్పుడు సార్ ఇలా అన్నారు: "మనం ఆకలి వేస్తే అన్నం తిన్నా వద్దా అని చీటీలు వేస్తామా? అలాగే గొలగమూడికి రావాలా, వద్దా? అని చీటీలు ఎందుకు వెయ్యడం"

సాయికి సమాధి అనంతరం శ్రీ సార్ మార్గదర్శకం - మాయలో మునిగి పోకుండా శ్రీ సార్ ప్రసాదిస్తున్న అనుభవాలు ఇలా పంచుకుంటున్నాడు:

1) ఒప్పుకున్న పని క్షుణ్ణంగా చేయి లేదా ఒప్పుకోకు - శ్రీ సార్ సమాధి అనంతరం పూజ-నైవేద్యం మొదలుపెట్టి ఒక రోజు మర్చిపోతే శ్రీ సార్ స్వప్న దర్శనం లో హెచ్చరిక చేసారు.


శ్రీ పిళ్లి సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

2) “ఈ ఇంటికి యజమానిని నేనే” - అభయం శ్రీ సార్ స్వప్న దర్శనం తో పూజ గది లో పీటం మీద కూర్చొని చెప్పటం - పూజ స్వీకరిస్తున్నారు - సర్వము చూస్తున్నారు - చూసుకొంటున్నారు అన్న అనుభవం ఇచ్చారు.
3) కరోనాలో అందరికి ఒకేసారి జ్వరం వస్తే, ఏమి చేయాలి? అనుకుంటూ ఉంటే - యజమానిది కదా బాధ్యత అన్న ఆత్మ ప్రేరణ తో ఎంతో తేలిక చేసి తరువాత పరిస్థితి సద్దటం.
4) ఒక సారి ఆఫీస్ లో జరిగేవి నచ్చక/ధర్మం అనిపించక HoD క్రింద రాజీనామా చేస్తానని చెపుదామా అనుకుంటూ శ్రీ సార్ తో పూజ మందిరంలో చెప్పుకుంటే - నువ్వు అడిగితే నిన్ను HoD చేసానా ? అన్న ఆత్మ ప్రేరణ. అన్నీ (మార్పు) చేసేది నేనే ! ఆ ఎరుక నిలుపుకోవటమే నీ పని అన్న ఎరుక కలిగించచారు.
5) శ్రీ సార్ సందేశం అడిగితే “భరద్వాజ మాస్టారి రచనలు మరల మరల చదువు” అని మొదట కొంత vauge గా వస్తే మరల శ్రీ సార్ లెటర్స్ బుక్ లోంచి అడిగితే “భరద్వాజ మాస్టారి రచనలు మరల మరల చదువు” “ పారాయణ అని తొందర వద్దు” హృదయ గతం కావాలి” అని స్పష్టంగా తెలపటం. శ్రీ సార్ సమాధికి ముందు “నీకు మాష్టారి రచనలో రీడింగ్ ఇప్పించాలి” అని చెప్పినది మరల గుర్తు చేయటం.
6) శ్రీ భరద్వాజ మాష్టారు స్వప్న దర్శనం ప్రసాదించి ధ్యానం చేయ మనటం - చేస్తుంటే గమనించటం. ప్రతి క్షణం కనిపెట్టుకొని ఉంటూ ఆయనపై ఆధారపడుటకు సకాలంలో పిల్లల సత్సంగం, పెద్దల సత్సంగం, SMST ద్వారా సాముహిక కృషి, ధ్యానం మొదలు పెట్టించి కొనసాగిస్తూ ఉంచారు.


శ్రీ పిఠీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఓం గురుభ్యోనమః

శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

Excerpt from Sir Letters:

"నిస్సహాయుడనై నీ పాదముల నాశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే ప్రభూ. మాయ నా దరి చేరకుండా మీరే చేయాలి. మా బహిరంతరముల యందున్న మిమ్ములను అనుక్షణం గుర్తించుచూ మీ ఆజ్ఞలను తు||చ|| తప్పకుండా పాటించేటట్లు నాకు శక్తి ప్రసాదించు ప్రభూ" అని క్లుప్తంగా చెప్పుకో. హృదయపూర్వకంగా చెప్పు. **ఆ ప్రార్థనలో నీ సాధనలో వచ్చే ఇబ్బందులు, doubtలు అన్నీ వారికి విన్నవించుకో. అది living ప్రార్థన.**

17-09-05న శ్రీమతి లక్ష్మక్కకి: శరీర అవసరాలకు, చాపల్యాలకు భేదం వివరణ

గొలగమూడి

17-09-05

పూజ్య గురుబంధువులైన లక్ష్మక్క గారికి, చి|| సాయికి శ్రీ స్వామివారి కృప సదా ఉండాలని ప్రార్థిస్తూ పె. సు. వ్రాయటం. అమ్మా! శరీర అవసరాలకు చాపల్యాలు అనే వాటికి చాలా గొప్ప భేదం ఉంది. చాపల్యాలు అంటే రుచిగా ఉందని రోజూ తినే కంటే ఎక్కువగా తినటం. తనకు గొప్ప ఆకలి అయినట్లు దొంగ ఆకలి వస్తుంది. అది గుర్తించి ఇది నిజం ఆకలి అయితే ఒక అరగంట ఆగి తింటాను. ప్రస్తుతానికి రోజూ తినే పరిమాణం (మోతాదు) తినేశాను అని తినటం మానెయ్యటం. నేను చక్కర తినినట్లు, తినకుండా ఆపెయ్యటం. ఒక అరటి పండు తిని ఆపాలి. **మాయ నాదరి చేరకుండా చేయమని ప్రార్థిస్తూ మాయను కౌగలించుకోకూడదు.** అరటి







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

పండ్లు చూస్తే తినేస్తామని అరటిపండ్లే ఇంటికి తేకుండా ఉండటం చాపల్యాలను జయించటం ఎలా అవుతుంది? తన చుట్టూ బోలెడు అరటి పండ్లు ఉన్నా చూస్తూ కాగితాల వలే, కట్టెల వలె ఆడ పడేసి ఉండగలగాలి. ఉదా: జనక మహారాజు దగ్గర శుక మహర్షి ఉన్నట్లు. మీరెలాగైనా శుకుణ్ణి వంచించి కామోద్రేకుడిని చేయండి అని జనకుడు వేశ్యల్ని పంపాడు. ఆ గదిలో ఎవ్వరూ లేరు, శుకుడు తప్ప. ఆ వేశ్యలు అర్ధ నగ్నంగా నృత్యాలు చేసి శుకుణ్ణి తాకి, లాగి ముద్దుల వర్షం కురిపించినా ఆయన శిల వలే కూర్చున్నారు. అదీ చాపల్యములు నశించటం ! **స్త్రీలకు దూరంగా ఉంటూ సందు దొరికినప్పుడు మానసిక వ్యభచారం చేయటం కాదు**. అలాంటి బలహీనత ఉంటే అది తీర్చేసుకోవాలి కాని, అలాంటి వాటికి ఎన్నాళ్ళు దూరంగా ఉన్నా మనలోని ఆ వాసనలు నశించవు కదా. వాసనా త్రయము నశించాలి అంటారు. వాసనాత్రయము, ఈషణ త్రయము ఒకటే ననుకుంటాను. లోకవాసన, శాస్త్ర వాసన, ఇంకొక వాసన ఏదో గుర్తు లేదు మీరు చెప్పండి. దారేషణ, ధనేషణ, పుత్రేషణ. **నియమిత కాలంలో స్మరణ కాదు మనకు నిరంతర స్మరణ కావాలి.** నియమిత కాల స్మరణ లౌకికులకు. మనకు ఒకరు అన్నా అనక పోయినా సాధకులమే. సాధనలో ఒకటవ తరగతి కాకున్నా ఇంకా క్రింది తరగతి వాళ్ళమైనా శ్రీ మాష్టారు చెప్పిన నిరంతర స్మరణ ఒక్కటే మనకు శరణ్యం కావాలి. స్మరణ అంటే ఓ దేముడో, ఓ దేముడో అనుకోవటం కాదు అది నామ స్మరణ. భగవత్ స్మరణ , నిరంతర భగవత్ స్మరణ ఉండాలి. కూరలు తరుగుతున్నాము. ఓ గురుదేవా ఈ కూరల రూపంలో శక్తిగా మీరుండి మా లోపలికి వస్తున్నారు. ఆ శక్తిని ఈ శరీరం ద్వారా మీ స్మరణ చేసేందుకు వాడేటట్లు నాకు సహకరించండి







శ్రీ పిళ్ళి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

సాయి అని చెప్పుకొని తరగటం. దోవన నడుస్తున్నాము. ఈ భూమి నీ రూపమే. ఈ శరీరం నడిపించేందుకు అవసరమైన ప్రాణ చలనము మీరే. ఈ ప్రాణ చలనానికి సహకరించు ప్రాణ వాయువు మీరే అనుకుంటూ **గురుదేవుని దివ్య విలాసాన్ని స్మరించాలంటారు శ్రీ మాష్టారు**. శ్రీ స్వామి వారు దయ తలిస్తే మరొక జాబు వ్రాసేందుకు ప్రయత్నిస్తాను.

మీ పె. సుబ్బరామయ్య.

********** సద్గురు దేవా శరణం శరణం **********

25-03-99న శ్రీమతి లక్ష్మక్కకి: శ్రీ మాస్టారు తమకు ఎలా ప్రతి క్షణం నేర్పిస్తున్నారో చెపుతూ

గొలగమూడి, 25-03-1999

పూజ్యులైన శ్రీమతి G. లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు.

మీరు వ్రాసిన letter చేరినది. ఎన్నాళ్ళు గా (హైదరాబాద్ లో) ఉంటున్నారు? ఈ విధంగా నైనా తమరు శ్రీ నాంపల్లిబాబా గారిని దర్శిస్తున్నారు. చాలా సంతోషం. వేసవి సెలవుల్లోనైనా శ్రీ స్వామి వారి దర్శనానికి ఒకసారి గొలగమూడికి రండి. శ్రీ సాయి మాస్టారు నిలయం చూడవచ్చు. శ్రీ మాస్టర్, శ్రీ సాయి, శ్రీ స్వామి వారి పటాలు పెట్టి అఖండ దీపం ఉంచాము. నిత్యం సాయంత్రం 6.30 నుండి 8.00 వరకు సత్సంగం. చాలా కొద్ది మందితో. ఎవ్వరూ రాకుంటే ఇద్దరితో. ఎవ్వరిని పిలవటం లేదు. మిలారేపా చరిత్ర చదువుతున్నాము. అది కాగానే శ్రీ సాయి ప్రబోధామృతం, తర్వాత అవధూత బోధామృతం. శ్రీ మాష్టారికి నా మీద


శ్రీ పిళ్లీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరాయుడు గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఎంత దయో చూడండి. వారి నిలయాన్ని నిర్మించుకొని నా కోరిక ప్రకారం నా దగ్గరుండి గైడ్ చేస్తున్నారు. కానీ నేనే మొద్దుబారి కాలం వృధా చేస్తున్నాను. ఈ మధ్య మూడు రోజులు మూడు సందేశాలిచ్చారు.

తొలి రోజు – ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు.

రెండవ రోజు- మాయ ఎవ్వరిని తనంతట తానుగా అతిక్రమించ నివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను అతిక్రమించాలి.

3వ సారి - సద్గురువును అక్కిం వెంకటరామిరెడ్డి లాగా వెంబడిస్తే దైవ దర్శనమే గాక భుక్తికి కూడా కొరత లేదు.

వారు నిత్య సత్యులని తన భక్తుల ఎదుట సర్వత్ర సర్వదా ఉన్నారని, పిలిచీ పిలువక ముందే పలుకుతారని పై సందేశాల ద్వారా నిరూపించారు. **వారిని ఏమీ కోరకుండా నిరంతరం నాకు తోడుగా ఉండి నన్ను మీ ఇష్ట మొచ్చినట్లు నడపండి. ఏది ముందు కోరాలో ఏది వెనుక కోరాలో తెలియని బుద్ధి హీనుడను అని మాత్రం ప్రార్థన చేస్తున్నాను.**

అక్కయ్యా! ఎంత గొప్ప పుణ్యం చేసినామో గాని మనందరం మాస్టారికి సన్నిహితులము అయినాము. ఇక జన్మకు ఏమీ అక్కర లేదు.

బాబు! ఏ పనైనా సక్రమంగా చేయాలంటే మన చేతిలోని పనిముట్టు IMPLIMENT మంచిదిగా ఉండాలి. అది ఎంత మంచిదైతే మనం పని అంత చక్కగా చేయగల్లుతాము. ఈ శరీరంతో మనం భగవంతునికి సేవ చేసి తరిస్తాము. ఇంజనీరు తన మేధా సంపత్తితో, సేవిస్తే కార్మికుడు తన కండ బలంతో సేవిస్తాడు. ఎక్కువ తక్కువలు లేవు. **గనుక నీవు నీ మెదడుకు మేత బెట్టి చక్కని ఇంజినీరు అయితే నీ ద్వారా దేశము అనబడు దైవ కార్యానికి మంచి సేవ దొరుకుతుంది**. **గనుక ఇప్పుడు నీవు చేయవలసిన పూజ, ధ్యానం అంతా చదువే.** నీవు ధరించ బోయే IMPLIMENT పరికరాన్ని బాగా పదును పెట్టుకొని చక్కని IMPLIMENT తయారు చేసుకోవాలి. అది భగవంతుడు మనకు నిర్దేశించిన పని. ఆ పని అత్యంత







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

గొప్పగా నెరవేర్చేటట్లు చేయమని శ్రీ నాంపల్లిబాబాగారిని ప్రార్థించు. **సత్ పౌరుడిగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తి కలిగేటట్లు నెరవేర్చేటట్లు ఆశీర్వదించమని అడుగు. స్వార్థం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తూ, లోకంలో పాగడ్తలకు కీర్తి ప్రతిష్టలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీ వైపు నుండి హృదయ పూర్వకమైన కృషి చెయ్యి.**

నీకు ఏ మాత్రం తీరిక ఉన్నా నాకు తెలిసిన మాస్టారు అనే పుస్తకం మరల మరల చదివి, శత్రు మిత్రుల యెడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాష్టారి ఆచరణ ఎలా ఉండేది చూచి నేర్చుకో. చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి. శ్రీ బాబాగారి దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్థన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో మాటలు మాను. అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగ పడుతుంది.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

********** సద్గురు దేవా శరణం శరణం **********

22-05-2005 న సాయి కి: గురుసేవకు మానసిక సాధన: checklist

om

గొలగమూడి, 22 – 5 – 05

Dear Sai !

సద్గురువు లభించగానే అంతా అయిపోయినట్లు కాదు. వారు చెప్పింది చేయాలి . అలా చేసేందుకు మాయ పాంచి ఉండి ఎప్పుడూ మనలను చేయనీయకుండా అడ్డు పడుతుంది. మాయకు లోబడినవాడు మానవుడే కాదురా అన్నారు. అంటే మానవుడకంటే హీనుడని అర్థం.







శ్రీ పిళ్లై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

శ్రీ జ్ఞానేశ్వర్ మహారాజ్ చెప్పిన మాటలు గుర్తుంచుకో.

దైవీ హ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా
మామేవయే ప్రపద్యన్తే మయా మేతం తరంతితే.

సద్గురువనెడి మంచి నౌక లభించినవారు :

1. **అనుభవమనెడి కౌపీనము ను బిగించి**
2. **అహంకారమను మిక్కుటమైన బరువును పారవైచి**
3. **సంకల్పములు, వికల్పములనెడి అలల నుండి తప్పించుకుని**
4. **విషయాసక్తి అనెడు తీవ్రమైన వానదెబ్బ నుండి కాపాడుకుని**
5. **ఆత్మబోధ యనెడు బల్ల కట్టునందుకుని**
6. **వైరాగ్యమనెడు చేతులతో నెట్టుకొనుచు**
7. **శ్రద్ధా, సామర్థ్యములపై తేలుచూ**

నన్ను పొందగలరు.

పై ఏడు అంశము ల ద్వారా మనము శ్రద్ధ తో కృషి చేస్తూ ఉంటే తప్ప, వారి కృప మనకు కల్గదు. **పిచ్చి ప్రార్థనలు లక్ష చేసినా అవి గాలికి పోతాయి. మనం శ్రద్ధతో చేసిన కృషే లెక్కలోనికి వస్తుంది.**

మొట్టమొదటనే నీ అనుభవాన్ని చూచుకుని ప్రవర్తించమంటారు. ఏది తింటే ఏమైంది, ఎంత తింటే ఏమైంది, ఏది తిన్నప్పుడు చదువు బాగా సాగింది. ఎంత తింటే మనం హుషారుగా ఉండగలిగాము అనేవన్నీ అనుభవం ద్వారా తెలుసుకుని ఆచరించు. **కఠోర నియమ పాలన చేయమంటారు. చాపల్యంబులు నసించనిదే వెయ్యి జన్మలైనా మనం అక్కడనే ఉంటామో ఇంకా దిగజారుతుంటామో తెలియదు**. మిగతా విషయాలన్నీ వదిలేసి మనకు శ్రీ స్వామి వారిచ్చిన పనిమీద మనదృష్టంతా పెట్టాలి .







శ్రీ పిళ్ళై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

శ్రీ స్వామివారి ఆశీస్సులతో

పె.సు.

********** సద్గురు దేవా శరణం శరణం **********

21-01-1999 న శ్రీమతి భవాని గారికి : సంతోషానికి మార్గం - కష్టాలను ప్రసాదంగా స్వీకరించగలిగటం

గొలగమూడి

21-01-1999

పూజ్య గురుబంధువు శ్రీమతి భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మాష్టారు "మాయ తనకై తానే ఎవ్వరినీ తనను అతిక్రమించ నివ్వదు. మనమే మన ప్రత్యేక ప్రయత్నంతో మాయను అతిక్రమించాలి", అని శెలవిచ్చారు. మాయను అతిక్రమించనంత వరకూ మీకు దు:ఖం తప్పదు. మాయను అతిక్రమించే ప్రయత్నమే భక్తి, సాధన. దానిని మనకు శ్రీ మాష్టరు గారు అనుగ్రహించాలని రకరకాల కష్టాలు పెడుతుంటారు. ఆ కష్టాలను తట్టుకోలేక భగవంతుడు మనకు ఏమీ చేయలేదనుకుంటాము. **భక్తిని నేర్చుకోమని మనకు ట్రైనింగ్ ఇవ్వడంలో ప్రథమ సూత్రం కష్టాలు. వాటిని (కష్టాలను) కష్టాలుగా గాకుండా, వారి ప్రసాదంగా స్వీకరించ గలిగితే ఎంత సంతోషంగా ఉంటుందో చెప్పలేను. అసలు మనం ఏమీ చేయలేము. అంతా ఆయనే చేస్తున్నాడు. ఆయన ఆడించే నాటకరంగంలో ఒక పాత్ర ఇచ్చి మనలను ఆడమన్నాడు - అని గుర్తెరిగి నడుచుకుంటే దు:ఖమే లేదు. అలాగాకుంటే మనం కొన్ని ఊహించుకొని అలా జీవించాలనుకొని ప్రయత్నిస్తే అంతా దు:ఖమయమే అవుతుంది.** అన్నీ ఉండి, భర్త దగ్గరే ఉండి, కార్లలో తిరిగే వారికి ఎంత దు:ఖం హృదయంలో ఉంటుందో ఎప్పుడైనా ఊహించారా? అందరికీ అలా ఉండదు. **చాలా మందికి ఉంటుంది ఎందుకు?**







శ్రీ పిళ్ళి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

తీరని కోరికలే కారణం. ఉదాహరణకు: భర్తపై అనుమానం, ఆ పైన ఇద్దరికీ తగాదా. కొందరికి స్నేహితులు మోసం చేసినందున బాధ. ఢిల్లీలో ఒకరికి ఒక ఇండ్ల ప్లాటు ఉంది. వాళ్ళు బాడుగ ఇంట్లో ఎక్కడో ఉన్నారు. ఆ ఇండ్ల ప్లాటును ఒక దుండగుడు ఎవరో ఒకరికి నాదేనని చెప్పి అమ్మేశాడు. కొన్నవాడు ఇల్లు సగం కట్టినాక అసలు వాళ్ళకు తెలిసి వచ్చి అడిగితే, 20 రోజులలో మీకు డబ్బు ఇస్తాను. ఇప్పుడు stay తెచ్చి పని ఆపవద్దు అని బతిమాలి వారంలో slab వేసి మరొకరికి అమ్మి వెళ్ళిపోయాడు. 20 రోజుల తర్వాత వచ్చి చూస్తే మనుషులు మారారు. ఇప్పుడు కోర్టుకు పోయారు. కోర్టులో 3 సంవత్సరముల నుండి కేసు నడుస్తుంది. వీళ్ళ మనసుకు అంతా ఇంతా చికాకు కాదు. ప్లాటు ఖరీదు 10 లక్షల రూపాయలు, చూస్తూ పోగొట్టుకోలేరు. **ఇలాంటి బాధలు ఎన్నో. అన్నింటికీ ఒకటే వైద్యం. సాయి మాష్టరు గారికి వప్పచెప్పి నిశ్చింతగా ఉండగలగడం. ఎలా ఉండగలగడం? భవిష్యత్తులో మన గతి ఏలా? మన పిల్లల గతి ఎలా అనే చింత లేకుంటే నిశ్చింతగా ఉండగలము. అంతా చేసేది ఆయనైతే, మనం వేషగాళ్ళము మాత్రమేనని గుర్తిస్తే చింతేలేదు.**

ఆశీస్సులతో

పె. సుబ్బరామయ్య

------- సద్గురు దేవా శరణం శరణం -------

26-02-2000 న శ్రీ పసుమర్తి రాఘవులు గారికి: ఆశ-ఆచరణ, ఆలోచన-ఖర్మ ఫలితము

గొలగమూడి

26-02-2000

పూజ్య గురు బంధువులైన శ్రీ పసుమర్తి రాఘవులు గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. నా ఆరోగ్యం చాలా బాగుంది. **జనవరి 2వ తేది రాత్రి**







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

నుండి ఏది రోజులు ఆరోగ్యంగా ఉన్నా, అది కేవలం శ్రీ స్వామివారు నా కళ్ళు తెరిపించాలని పెట్టిన ఇబ్బంది. ఇకనైనా తీవ్ర సాధనకు అంటిపెట్టుకుని ఉండమని గుణపాఠం చెప్పారు. కానీ ఎంతో మలిన మనస్కుడనైనందున ఇప్పటికీ అలా చేయలేకుండా ఉన్నాను. అయితే నేనెంత ఘోరంగా మార్గం తప్పినా శ్రీ స్వామివారు మాత్రం ఈ మొండి దున్నపోతు చేత సేద్యం చేయించక మానరు అనేది, జనవరి 2వ తేది రాత్రి నా పరిస్థితి తెలుపుతుంది. భవానీగారు మందు పంపినందులకు చాలా సంతోషము. కృతజ్ఞతాభివందనలు. అవసరం వచ్చినప్పుడు తప్పక వాడుతాను. ఆ మందు జాగ్రత్తగా దాచి పెట్టాను.

ఆధ్యాత్మిక విషయాలు ఏమి ఉన్నాయి. ఏమీ లేవు. లక్ష్మక్కగారు మీకు భగవంతుడు ఏర్పాటు చేసిన నిధి. వారు చెప్పేమాటలు ఆచరించండి. మనం తృప్తి, శాంతి, ఆనందం కావాలనుకుంటాము. కానీ అవి పొందే మార్గం ఎందరు మహనీయులు చెప్పినా ఆచరించలేకున్నాము. **కాకబలికి వేయడం, సాయికి దండం పెట్టడం, నామకార్థం పారాయణ చేయడం అవి శాశ్వతంగా తృప్తి, శాంతి, ఆనందం పొందేందుకు చాలవు. మనలో ఆశ చావాలంటారు పెద్దలు. ఆశ అంటే హెలికాప్టర్లు కొనాలనే తలంపు కాదు. మనలను గురించి ఇతరులు ఏమనుకుంటారో - అనే తలంపు కూడా ఆశే.** - మన బతుకు మనం బతకాలి కానీ ఇతరుల కొరకు బతకడమేమిటి. వాళ్ళు మనలను ఉద్దరిస్తారా? **శ్రీ స్వామివారు చెప్పినట్టు ఆచరించాలి.** ప్రతి జీవికీ అనుభవానికి ఏమి రావాలో, ఏమేమి తినాలో, ఏమేమి కట్టుకోవాలో ముందే నిర్ణయమై ఉంటుంది. ఇప్పుడు మనం స్వామి మాటను కాదని పాకులాడినా ఆ జీవులకు ఆ ముందు నిర్ణయం కంటే ఏమీ ఎక్కువ అనుభవించే యోగ్యత ఉండదు. ఒకవేళ వారికి ఆస్తిపాస్తులున్నా అది అలా







శ్రీ పిళ్ళై సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

ఉండాల్సిందే అనుభవించలేరు. ఇది ప్రతివారికీ తెలిసి కూడా సాయి చెప్పినది ఆచరించలేకున్నారు. ఇదే మాయ యొక్క ప్రతాపం.

ఈ మాయ యొక్క ప్రతాపం నుండి మనలను రక్షించేందుకే మహనీయులందరూ అవతరించారు.

మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే - అంటారు గీతలో మాయను దాటుటకు శక్యము గాదు, కానీ నన్నే శరణు పొందినట్లు అయితే మాయను సులభముగా దాటవచ్చు అంటారు, కృష్ణ పరమాత్మ.

నన్నే శరణు పొందు - అన్నారు. నన్నే - అంటే ఇతరము అనేది ఏదీ కోరకు. నన్నే శరణు పొందు అంటున్నాడు. మనమంతా వారిని శరణు పొందక, మన ఆలోచనల వల్లనే ఏమో మేలు జరుగబోతుందని ఆలోచనలలో అనుక్షణం గడిపేస్తుంటాము. తద్వారా జన్మ పరంపరలు, ఈ ఆలోచనలకు తగిన జన్మలు సిద్ధం చేసుకుంటాము. అందుకే ఈ ఆలోచనలనుండి విముక్తి పొందించేందుకే పారాయణ పెట్టారు. అక్కడ కూడా కళ్ళు పారాయణ చేస్తుంటే మనసు ఆలోచిస్తుంది. ప్రతి పేరాగ్రాపు మనమే చదువుతుంటే పుస్తకం మూసి ఈ పేరాగ్రాపులో ఏమైంది అని తిరిగి మననం చేసుకుంటూ సాగితే మన మనస్సు, కాలము సాయికి సమర్పించినట్లవుతుంది. అలా చేసి మనందరం తరించేటట్లు చేయమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తున్నాను.

పె. సుబ్బరామయ్య

-------- సద్గురు దేవా శరణం శరణం --------

25-03-2000 న శ్రీమతి లక్ష్మక్క గారికి : మమ మాయా దురత్యయా (శ్రీ సార్ పరిప్రశ్న)

గొలగమూడి

25-03-2000







శ్రీ పిఠీ సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

పూజ్య గురుబంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

మీ లెటరు చూచి చాలా ఆనందమైనది. మీ లెటరుకు రిప్లై వ్రాయడం కూడా సత్సంగమే కదా! అందుకే ఆనందం. పిల్లలు కులాసానా! సార్ గారు ఎలా ఉన్నారు? మీ ఆరోగ్యం బాగుంది కదా? రాజు, నాగమణి, మిగిలిన వాళ్లందరినీ అడిగినట్లు చెప్పండి.

నాకు చాలా రోజులుగా "సదా సత్ స్వరూపం" స్తోత్రం చదివినప్పుడల్లా మనం వట్టి అబద్దాలు స్తోత్రం చేస్తున్నాము అని ప్రతినిత్యం అనిపిస్తుంది.

ఎందుకంటే -

"సాయి రూప ధర రాఘవోత్తమం – భక్త కామ విభుద ధృవం ప్రభూ;
మాయయోపహత చిత్త శుద్ధయే – చింతయామి అహర్నిశంముదా".

అన్నారు ఉపాసనీబాబా గారు. **అహర్నిశలూ నిన్ను చింతన చేస్తాను, మాయచేత హతమైన నా చిత్తమును శుద్ధిచేయుము అని ప్రార్థిస్తున్నాము. మనము అహర్నిశలూ చేసేది నిజమేనా? వట్టి వట్టి ప్రార్థనలా? మాయచేత ఆక్రమించబడి హతమైన మనస్సు నిరంతరము పరమాత్మను చింతిస్తుందా. మనలను ఆక్రమించిన మాయ, మనలను అలా చింతింపనిస్తుందా అనేది నా సమస్య.** మీకు తప్ప చాలా మందికి వ్రాశాను. ఎవ్వరూ చెప్పకపోతే ఇక లాభం లేదని **శ్రీ మాష్టరు గారికే నమస్కరించి నా సందేహం తీర్చమని అడిగాను.** మన మీద వారికెంత అనురాగమో చూడండి. అడిగిన వెంటనే జ్ఞానేశ్వరి భగవద్గీత చదవమన్నారు. భగవద్గీతలో కూడా ఇదే సమస్య ఉంది?

"మమ మాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే"







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

నా మాయ దాటశక్యము కానిది. కానీ నన్నొక్కడినే శరణు పొందినట్లయిన మాయను దాటగలవు. మాయకు లోనైన మనము భగవంతునికి అనన్య శరణాగతి చేయగలమా? ఆ మాయ మనలను అలా చేయనిస్తుందా?

జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఈ ఒక్క శ్లోకానికి నాలుగు పేజీల వివరణ వ్రాశారు. అందులో 3 1/2 పేజీలు మాయ యొక్క స్వరూపము, దాని ప్రతాపము వర్ణించారు. మిగిలిన అర పేజీలో కొత్త పేరాగ్రాఫు మొదలు పెడుతూ - **సద్గురువును ఆశ్రయించిన వారికి ఈ మాయ యొక్క బాధ లేదు అన్నారు శ్రీ జ్ఞానేశ్వరులు.**
బాగానే ఉంది గాని సద్గురు యొక్క సమాగమము ఆశ్రయము పొందడం ఎలా? ఇది మరొక సమస్య.
నేను వెంటనే శ్రీ మాష్టారిని ప్రార్థించకుండా రెండు మూడు రోజులు నా సొంత తెలివి మరియు ఇక్కడుండే మిత్రులను అడిగినా సరైన సమాధానం రాలేదు.

గీతలో 7 అధ్యాయము 28 శ్లోకం అనుకుంటాను...
ఏతాం త్వంత గతం పాపం - జనానాం పుణ్య కర్మణాం
తే ద్వంద్వ మోహ నిర్ముక్తాః - భజంతే మాం దృఢ వ్రతాః
ఈనాటి పుణ్యఫలము గతంలోని పాపఫలం కంటే ఎక్కువగా ఉంటే నన్ను దృఢవ్రతులై భజించగలరు. జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఈ శ్లోకము నాకు బోధపడునట్లు వివరించలేదు. **పుణ్యకర్మలు ఏమిటో చెప్పలేదు. మరలా గొడవే అయింది. ఇక వీలులేక శ్రీ మాష్టరు గారినే ప్రార్థించాను.** వెంటనే నా మనసులో అవధూతలీలలో ఒక చోట పుణ్యము అనే మాట శ్రీ మాష్టారు గారు వాడిన సన్నివేశం గుర్తుకు వచ్చింది. అది ఏమిటంటే - ఒక సేవకుడు శ్రీ స్వామివారి కోరిక మేరకు, వారిని తన వీపు మీద ఎక్కించుకొని సిద్ధలయ్య కొండపైకి మోసుకుపోతాడు. అప్పుడు శ్రీ స్వామివారు అంటారు







శ్రీ పిళ్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

"అయ్యా! మూరకు మూడు కోట్లు కట్టి రసీదు తీసుకుపోయ్యారయ్యా" అని. దీనికి మాష్టరు గారు వ్యాఖ్య వ్రాశారు - ఏమని?

ఆ సేవకుడు శ్రీ స్వామివారిని మోసిన ప్రతి మూరెడు దూరానికి అనంతమైన పుణ్యం అతని పేర జమ వ్రాయబడింది అని అర్ధం అని వ్రాశారు.

అంటే శ్రీ స్వామివారికి సేవ చేస్తే అనంతమైన పుణ్యమన్నమాట. మరి ఇప్పుడు శ్రీ స్వామివారు లేరు గదా? ఎవరిని సేవించి పుణ్యమార్జించాలి? అనేది నా సంశయము.

అందుకు శ్రీ మాష్టరు గారే నాకు తోచేటట్లు చేశారు. ఏమిటి? **- "అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకో" మన్నారు.** ఇదే విధంగా శ్రీ సాయి చరిత్రలో కుక్కకి రొట్టె పెడితే నాకే పెట్టావు అన్నారు. పిల్లిని కొడితే నన్నే కొట్టావు అన్నారు. గనుక **ఏ ప్రాణిని ఆదరించినా, నిరాదరణ చేసినా అది వారికే చెందుతుందని చెపుతున్నారు. గనుక ఏ ప్రాణికి హితము చేసినా లేక ఉపకారము చేసినా అది వారికే చెందుతుంది గనుక అది పుణ్యకర్మ అని నాకు తోచింది.** కానీ గ్రంథ మూలకంగా ఇవి పుణ్యకర్మలు అనే మాట నాకు దొరకలేదు.

పై వివరణంతా బాగుంది కానీ నా మనస్సు, గ్రంథము లో ఇవి పుణ్యకర్మలు అని ఎక్కడా చెప్పలేదు కదా. గీతలో చెప్పియున్నా నాకు ఫలానా చోట అని తెలియలేదు గదా అని మదన పడుతూనే ఉన్నాను.

22-03-2000 ఉదయం రేడియో తిప్పాను. సరిగ్గా సూక్తి ముక్తావళిలో వేమన పద్యం చదువుతూ దాని భావం చెపుతున్నారు. నాకు పద్యం వ్రాసేటంతగా గుర్తులేదు. భావం మాత్రం ఇది. **"ఏ జీవికి ఉపకారం చేసినా అది పుణ్యము. ఏ జీవికి అపకారం చేసినా అది పాపమే" అని శ్రీ వేమన గారు చెప్పారు. శ్రీ మాష్టరు గారు మన భావాలను, సందేహాలనూ ఎంత గొప్పగా వింటున్నారో, ఎంత చక్కగా వెంటనే మన సందేహాలు**







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

తీరుస్తున్నారో చూడండి. ఈ సందేశాల సారాంశం ఒకటే గదా! మన సాధనంతా ఇతర జీవులకు ఉపకారం చేయడమే ధ్యేయంగా సాగితే సర్వం సమకూరుతుందని తేలింది.

మా మామగారు ఉన్నారు - ఆయన ఎవరినో దోవన పాయ్యేవాళ్ళను తీసుకు వచ్చి అన్నం పెట్టాలంటాడు. శ్రీ స్వామి వారు ఆకలై కొంగు పట్టిన వాడికి అన్నం పెట్టమన్నారు -అంటే మనలను అడగాలి. అంతేగానీ మనం అన్నం పెట్టాలని అతిథిని వెతుక్కోకూడదని అర్థం. అలాగే ఇతర సహాయాలు కూడా. **అందరిలో అంతర్యామిగా ఉన్న పరమాత్మను నిరంతరం గుర్తిస్తూ ధర్మం, సత్యం తప్పకుండా నడిపించమని హృదయపూర్వకంగా శ్రీ మాష్టారిని ప్రార్థిద్దాం.**

నమస్తే

పెసల సుబ్బరామయ్య

-------- సద్గురు దేవా శరణం శరణం --------

సార్ సత్సంగం

[కోరికలన్నీ సిద్ధించును గురుకృప కలిగిన]

కొన్ని రోజులు కొన్ని సంవత్సరాలైనా ట్రైనింగ్ ఈయమంటాడు. ఇది ఇది ఏమవుతుంది అంటే దాని ఇష్టం వచ్చినట్టు ఎట్టెట్టో పోతూ ఉంటుంది. అది కొన్ని జన్మలుగా ఆ సంస్కారం లేదు. కనుక చెప్పినా చెప్పకపోయినా ఆ టైంలో అంతర్ముఖం అయ్యే దానికి నువ్వు ట్రైనింగ్ ఇవ్వాలా. ఆ ట్రైనింగ్ ఇప్పుడు మనం చేసేటటువంటి హారతులు. ఆ మిష పెట్టుకుని అక్కడికి వస్తాము మనం. ఆ కొంచెంసేపు అయినా సరే ఆయన స్మరణలో ఉండే దానికి ప్రయత్నం చేస్తే, అలా చేస్తూ ఉంటే అలవాటు అవుతుంది కొన్నాళ్లకు. అలా చెయ్యకుండా ఉంటే మొహం మొట్టినట్లు ఉంటుంది. ఎట్టట్టునో పిచ్చిగా పోతూ ఉంటే అందుకని నువ్వు ఎన్ని పనుల్లోనన్నా







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

ఉండు ఎక్కడైనా కూర్చుని ఆ నువ్వు పని చేసే చోటునే రెండు నిమిషాలు మూడు నిమిషాలు పనిని ఆపి ఆయనను స్మరించు. పనేమో ఆయన పనేనని చేస్తూ ఉంటాము. మన స్వంత పని అని చెయ్యము. కానీ ఆయన పనేనని చేస్తున్నా మనస్సు మాత్రం పని వెంబడ పోవాల. పని వెంబడ పోకుంటే ఆ పని జరగదు. ఆ పనిని కూడా విత్డ్రా చేసి నిలిపేసి కొంచెం సేపు ఆయన్ని స్మరించు అంతటా ఉండే పరమాత్మను స్మరించు. నువ్వు రూపం పెట్టుకొని చూస్తే రెండవ క్లాసు. ఫస్ట్ క్లాస్ లోనే చేయాలి అంటే అంత ఉండే పరమాత్మను స్మరించు. అది నీకు వీలు కాలా, నాకు రూప ధ్యానమే బాగుంది రూపంలోనే పెట్టుకుని చూడు. అట్లా ప్రతిరోజూ కొంత సేపు చూస్తూ ఉంటే మనస్సు అహగాహన వచ్చి ఆ టైం వచ్చేతలికి అది ఆటోమేటిక్ గా పరుగులు తోలుతుందట అంతర్ముఖం అయ్యేదానికి. అట్లా అంతర్ముఖం చేసేది కనుక బాగా నేర్పించినట్లు అయితే నువ్వు పొమ్మన్నా కూడా అది ఎక్కడకూ పోదు. గమ్మున కూర్చుంటుంది అక్కడ. అది ఎప్పుడయ్యా అలా కూర్చుంటుందయ్యా అంటే ఆయన కృప కలిగినప్పుడు. ఆయన దానికి మంత్రం వేస్తాడు. ఏం చెప్తాడు మనకు తెలియదు ఆయన సంకల్పం. ఈ మనస్సు నిలిచి పోవాలా అంటే గమ్మున నిలిచి పోతుంది అంతే! ఇక మరలా దానికి వేరే చలనమే ఉండదు. అంటే మూడు సంవత్సరాలు నేను తంటాలు పడ్డా, మూడు సంవత్సరాలు తంటాలు పడిన తర్వాత ఆయనకు కృప కలిగింది. కృప కలిగింది మనకి టైమే తెలియదు కూర్చుంటే! అట్లనే కూర్చొని ఉండటమే! అంటే మూడు సంవత్సరాలు మనకు అలివి కానటువంటి మనస్సు ఆ రోజు అలివయ్యింది. అది మనకు అలివయ్యిందని కాదు ఆయన దయ వల్ల అది అలివయ్యింది. అట్లా







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

ఎప్పుడయ్యా అంటే మూడు సంవత్సరాలు పట్టు విడవకుండా చేసినందుకు అయ్యిందని మాట! మూడు సంవత్సరాలు కూడా మనమిష్ట మొచ్చినట్లు చేస్తూ వస్తే ఈ రోజు ఏడున్నరకి రేపు ఏడుకి ఇంకొక రోజు ఇంకొక టయానికి అది అలివై ఉండదు. మనము గట్టి పట్టుదలతో మూడు సంవత్సరాలు దాన్ని వేధించ బట్టి రాక రాక ఆయన కృప కలిగింది వీడు వదిలి పెట్టేటట్టు లేడు అని. అప్పుడు ఆయన దాన్ని స్వస్థత చేకూర్చాడు. ఎక్కడ పెడితే ఆడనే ఇకన టైమే తెలియదు. అట్లా కొన్ని నెలలు గడిచినాయి నాలుగు ఐదు నెలలు గడిచిపోయింది అట్టనే! కనుక ప్రతి వాడికీ కూడా పట్టుదలగా ఎన్ని పనులో ఉంటాయి నాకు అది పోతే బుడ్డ మునిగి పోతుందని. మన aim ఆ బుడ్డ మునిగిపోయేటటువంటి పని కాదు! మనకు మనం పెట్టుకున్నటువంటి రేంజ్, మనం పెట్టుకున్నారు వంటి ఆశయం అది కాదు. ఈ పనులు తుంగలోకి పోయినా గురు కృప పొందాలా! గురు కృప కానీ ఉండినట్లైతే కోరికలన్నీ సిద్ధించును. కాబట్టి ఎన్ని సిద్ధించినా ఎన్ని సిద్ధించక పోయినా గురు కృప పొందటం ఒకటే మన యొక్క ధ్యేయము! గురుకృప పొందనప్పుడు ఎన్ని ఎన్ని ఉన్నా కానీ కేవలము పిల్లకాయల ఆటే! ఏదో ఉంటాయి మోటార్ సైకిళ్లు ఉంటాయి కావాలంటే కార్లు ఉంటాయి. ఇంకేదైనా ఉంటాయి. ఇంకేదైనా ఉంటాయి. ఎన్ని ఉండినా అదంతా పిల్లకాయలు ఆడుకునే ఆట లాంటిదే కానీ బొమ్మలాట! అసలది కాదు. గురుకృప కలిగినట్లైతే లేనిది ఉండదు. లేదంటే వీడికి గురుకృప కలిగే సమయం వచ్చిందంటే ఫలానిది కావాలనేదే స్థితి ఉండదు. శివోహం! ఆనందంగా ఉండగలుగుతాడు. అట్లాంటి ఆనందాన్ని నీవు అనుభవించాలంటే ఏమీ లేకుండా ఆనందాన్ని అనుభవించటం. అన్నీ







శ్రీ పిళ్ళి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

పెట్టుకొని మెంటల్ టార్చర్ అనుభవించటం కాదు. ఇప్పుడు అన్నీ ఉండేవాళ్ళకి మెంటల్ టార్చరే! ఏమీ లేదు మట్టి గడ్డలు! లోకం దృష్టిలో మాత్రం వాడికి కార్లు ఉన్నాయి రా, వాడికి మిద్దెలు ఉన్నాయి రా అనుకుంటారు కానీ వాడు పడే చిత్రహింస ఎవరికీ తెలియదు. ఏమీ లేకుండా ఉంటే మాత్రం హాయిగా ఉంటాడు వీడు. ఏమీ లేకుండా ఎట్లా ఉంటుంది అయ్యా హాయి అంటే? ఉంటుందది హాయి ఎట్లా ఉంటుందో! అది అనుభవిస్తే తెలుస్తది ఆ హాయి ఎట్లా ఉండేది. మనస్సు వేరే వాటి మీదికి పోతే కదా! మనసు వేరే వాటిని ఆలోచిస్తూ ఉంటే అప్పుడు వీడికి ఏదైనా కావలసి వస్తుంది. మనసు వేరే ఆలోచనే పోక పోయె! అట్లాంటప్పుడు ఆనందంగానే ఉంటాడు వీడు. కనుక మనం పట్టుదలగా కనీసం ఆరతి కి వచ్చి కూర్చోటం అనేది పట్టుదలగా చేస్తూ ఉంటే అప్పుడు ఏ రోజుకో ఒక తూరి మనల్ని అనుగ్రహిస్తారు తప్పకుండా!

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై జై గురుదేవ దత్త !

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై !

మహాత్ముల వాక్యాలు

సమర్థ సద్గురు శ్రీ సాయినాధుని సూక్తులు







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరాయుడు గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

ఎవరైతే ఎప్పుడూ నన్నేచూస్తూ, నా గురించే వింటూ, ఎప్పుడూ 'సాయి, సాయి' అని స్మరిస్తూ, నా యందే మనస్సు నిలుపుతారో, వారు నిశ్చయంగా దైవాన్ని చేరుకుంటారు. వారు యిహపరాల గురించి భయపడనక్కర లేదు. నా భక్తుని యింట్లో అన్నవస్త్రాల లేమి వుండదు. నా బిడ్డనెలా పస్తుండనిస్తాను? (కానీ మీరు) తల్లికి తగిన బిడ్డలుకండి, (పుణ్యము, జ్ఞానము అనే) మీ భాండాగారాలను నింపుకోండి. నాకు అర్పించకుండా ఏమీ తినని వారికి నేను బానిసను. నావాణ్ణి ఎన్నటికీ దూరంగానివ్వను. నన్ను నమ్మినవారినెన్నడూ పతనం కానివ్వను. (నాపై నీకు విశ్వాసముంటే) సత్యాన్ని అంటిపెట్టుకో, నీ చెంతనుండి కాపాడుతాను. ఇచ్చిన మాట తప్పక నెరవేర్చు. నాపై విశ్వాసముంచి, ఓరిమితో వుండు, నీవెక్కడున్నా నీ వెంట నేనుంటాను.

పనిచేయి: దేవుని నామము ఉచ్చరించు; సద్గ్రంథాలు చదువు. పోటీలు, వంతులు కీచులాటలూ మానితే దేవుడు కాపాడుతాడు. నీవేమి చేసినా క్షుణ్ణంగా చేయి; లేదా చేస్తానని ఒప్పుకోకు. ఎవరి సేవనూ ఉచితంగా తీసుకోవద్దు. ఉదారంగా ప్రతిఫలమివ్వు. ఇది మన నియమం కావాలి.

నీ దగ్గరకు ఏ ప్రాణివచ్చినా తోలేయ్యవద్దు, ఆదరించు. ఋణానుబంధంపై నమ్మకముంచి గుర్తుంచుకో. ఆకలిగొన్న వారికి అన్నం, గుడ్డలు లేనివారికి గుడ్డలు యివ్వు. భగవంతుడు సంతోషిస్తాడు. నిన్నెవరైనాసరే ఏమైనా అడిగితే సాధ్యమైనంతవరకు యివ్వు, లేక యిప్పించు. “లేదు” అనవద్దు. ఇచ్చేందుకు ఏమీ లేకపోతే మర్యాదగా చెప్పు. చులకన చేయడం, కోపగించుకోవడం తగదు. నీ దగ్గరున్నా







శ్రీ పిల్లి సాయిబాబా శ్రీ భరద్వాజ మాస్టర్ శ్రీ సుబ్బరామయ్య గారు శ్రీ వెంకయ్యస్వామి శ్రీ దర్గాస్వామి

యివ్వాలనిపించకపోతే లేదని అబద్ధం చెప్పవద్దు. ఇవ్వలేనని మర్యాదగా చెప్పు. ఇవ్వలేకపోతే దానికి కారణం చెప్పు. అయిష్టమే కారణమైతే అదే చెప్పు.

ప్రాణులన్నిటి రూపాలలో నేనే సంచరిస్తుంటాను. ఎవరిపై కోపించినా, దూషించినా నాకు చాలా బాధ కలుగుతుంది. ఎవడు ధైర్యంగా నిందను, దూషణనూ సహిస్తాడో వాడు నాకెంతో ఇష్టుడు. నిన్నెవరైనా బాధించినా వాడితో పోట్లాడవద్దు. సహించలేకపోతే ఒకటి రెండు మాటలలో ఓర్పుగా సమాధానం చెప్పు. లేకుంటే నా నామం స్మరించి అక్కడినుండి వెళ్ళిపో. వాడితో యుద్ధంచేసి దెబ్బకు దెబ్బ తీయవద్దు. నీవెవ్వరితోనైనా పోట్లాడితే నాకు చాలా ఏహ్యం కల్గుతుంది. ఎవ్వరి గురించి తప్పుగా మాట్లాడవద్దు. నీగురించి ఎవరైనా మాట్లాడినా చలించకు. వాడి మాటలు నీకేమీ గుచ్చుకోవుగదా! ఇతరులు చేసే పనులకు ఫలితం వారే అనుభవిస్తారు.

నీవు చేసే పనుల ఫలితమే నీకుంటుంది. తక్కిన ప్రపంచం తలక్రిందులు కానివ్వు, దాన్ని లక్ష్యపెట్టక, ఋజుమార్గంలో వెళ్ళు. ఆనందానికి యిదే మార్గం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు